క్లుప్తంగా

సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గిరిధర్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లెలో చిందేపల్లె చారిటబుల్ ట్రస్ట్, సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగులపూడి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ వారం రోజుల టోర్నమెంట్‌లో మండలంలోని పలు గ్రామాల క్రీడా జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయన్నారు. తొలిరోజు 4 జట్లు పోటీల్లో పాల్గొన్నాయని పేర్కొన్నారు. చివరి రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రవి తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతరాయానికి మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నాగలాపురంలో..

నాగలాపురం: నాగలాపురంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ చంద్రనాయక్, ఏఈ జైసాయి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం సబ్ స్టేషన్‌లో మెయింటినెన్స్ పనులు కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత మృతి



గోపాలయ్య(ఫైల్)

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం పోలి దళితకాలనీకిచెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వై.గోపాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ పటిష్టతకు ఆయన ఎంతో కృషి చేశారని వారు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



రేణిగుంట: కేంద్రప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తోందని, దానిని వెంటనే ఉప సంహరించుకుని పాత విధానాన్ని అమలులోకి తీసుకురావాలని రేణిగుంట రైల్వే పెన్షనర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. రేణిగుంట బుగ్గవీధిలోని రైల్వే పెన్షనర్స్ యూనియన్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. కేంద్రం దిగి రాకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు హసన్‌సాహెబ్, కార్యదర్శి గుమ్మడి జయంత్‌కుమార్, కృష్ణమనాయుడు, రాజేంద్రన్, అప్పారెడ్డి, జ్ఞానశేఖర్, రవీంద్రబాబు, అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు



డీఎస్పీ భవ్య కిషోర్

రేణిగుంట: సంక్రాంతి సంబరాల్లో రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా కోడి పందేలు, జూదం, గుండాట, ఎడ్ల పందేలు(జల్లి కట్టు) నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేణిగుంట డీఎస్పీ ఎస్.భవ్య కిషోర్ హెచ్చరించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నిర్వహించిన వారు, ఆడినవారిపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎక్కడైనా జూదాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. సంక్రాంతిని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆమె కోరారు.

ఏర్పేడు: సంక్రాంతి వేడుకల్లో గ్రామాల్లో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీహరి హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో కోడిపందాల కేసుల్లో గతంలో పట్టుబడిన వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. సీఐ మాట్లాడుతూ కోడి పందాలు ఆడటం చట్ట విరుద్ధమన్నారు. జీవహింస చేయకూడదని తెలిపారు. కోడి పందాలు ఆడే గ్రామాలను ముందస్తుగా గుర్తించి నట్లు వివరించారు. ఎక్కడైనా పందేలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే 9440900729, 95735 03036 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మండలంలోని ఏర్పేడు, సీతారాంపేట, అంజిమేడు, పోతుమానిగుంట గ్రామాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా పోలింగ్ స్టేషన్‌లను డీఎస్పీ భవ్యకిషోర్ పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించాలని సూచించారు. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏర్పేడు సీఐ శ్రీహరి, ఎస్ఐ జిలాని పాల్గొన్నారు.

నేలతల్లికి పచ్చల హారం



వరదయ్యపాళెం: చెన్నవారిపాళెం వద్ద విస్తారంగా వేరుశనగ పంట



సత్యవేడు: సాగులో ఉన్న వరి

- విస్తారంగా రబీ వరి సాగు
- సత్యవేడు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో 12వేల హెక్టార్లలో పంట
- ఆర్బీకేల్లో అందుబాటులో ఎరువులు, పరికరాలు





వరదయ్యపాళెం: సీఎల్ఎన్‌పల్లెలో వెన్ను దశలో వరి, పాండూరు ప్రాంతంలో సాగులో ఉన్న వరి

సత్యవేడు నియోజకవర్గంలో పొలాలు పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా పడడంతో నేలతల్లికి పచ్చటి సింగారంలా ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తోంది. ప్రస్తుతం రబీ సీజన్‌లో ప్రధానంగా వరి పంటను విస్తారంగా సాగు చేశారు. సత్యవేడు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని నాగలాపురం, పిచ్చాటూరు, సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల్లో ఇప్పటి వరకు 6,675 హెక్టార్లలో వివిధ పంటలు సాగులో ఉన్నాయి.

సత్యవేడు డివిజన్‌లో సాగులో ఉన్న పంటలు (హెక్టార్లలో)		
వరి	-	5534
వేరుశనగ	-	347
ఉద్దులు	-	110

వరదయ్యపాళెం: సత్యవేడు నియోజకవర్గంలో ఈసారి రబీ వరి సాగు విస్తీర్ణం పెరిగింది. వర్షాలు పుష్కలంగా పడడంతో చెరువులు నిండుగా ఉన్నాయి. వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాల మట్టాలు బాగా పెరిగాయి. సాగునీటికి ఢోకా లేకా లేక పోవడం, ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల్లో సాగుకు అవసరమైన పరికరాలు, యంత్ర సామగ్రి, ఎరువులను అందుబాటులో ఉండడంతో వ్యవసాయం రైతులకు మరింత సులువైంది. సాగు సమయానికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ అవుతుండడంతో పెట్టుబడి సమస్యలను రైతులు అధిగమించి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రబీ పంటల సాగు లక్ష్యం 8187 హెక్టార్లు కాగా, సత్యవేడు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని నాగలాపురం, పిచ్చాటూరు, సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల్లో ఇప్పటి వరకు 6675 హెక్టార్లలో వరి, వేరుశనగ, ఉద్దులు పంటలు సాగులో ఉన్నాయి. ఈ సారి వరి సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ఒక్క వరి సాగు మాత్రమే 5534 హెక్టార్లలో సాగులో ఉంది. ఈ పంట దాదాపుగా కొన్ని చోట్ల ప్రస్తుతం ఎన్ను దశలో ఉంది.ఈ ఏడాది పంటలు భారీ విస్తీర్ణంలో సాగుకావడంతోపాటు దిగుబడి ఆశించిన స్థాయిలో వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో సూచనలు

రబీ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు పడడంతో రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఆర్బీకే సిబ్బంది రైతులకు సూచనలు, సలహాలు ఇస్తుండడంతో పంటలు ఆశించిన స్థాయిలో సాగులో ఉన్నాయి. రబీ సీజన్‌కు సంబంధించి 8,187 హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 6,675 హెక్టార్లలో వరి, వేరుశనగ, ఉద్దులు, ఇతర పంటల సాగులో ఉన్నాయి

–సుబ్రమణ్యం, ఏడీఏ, సత్యవేడు

అనుబంధ ఆలయాల అభివృద్ధి పనులు వేగవంతం



శ్రీప్రసన్న వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు



విరాళం అందజేస్తున్న దాత కుటుంబసభ్యులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పాలక మండలి చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పట్టణంలోని శ్రీప్రసన్న వరదరాజస్వామి, స్వర్ణముఖీ నది తీరంలో ఉన్న శ్రీఅర్ధనారీశ్వరాలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. వరదరాజస్వామి ఆలయంలో పనులు పరిశీలించి ఇప్పటికే 40రోజులు ఆలస్యమైందని, కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అదే విధంగా అర్ధనారీశ్వరాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి ఫిబ్రవరి 25 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అధికారులు మల్లికార్జున ప్రసాద్, నూకరత్నం, వేణుగోపాల్, పవన్‌కుమార్, సూర్యప్రసాద్, ప్రతాప్, బాలాజీ, స్థపతి కుమార్, కాంట్రాక్టర్లు యువకిషోర్, విజయభాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఆవు, దూడ కానుక

అర్ధనారీశ్వరాలయానికి ముక్కంటి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ఆవు, దూడను వితరణగా అందజేశారు. వీటిని ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. అర్ధనారీశ్వరాలయం వద్ద గోవులకు షెడ్ ఏర్పాటు చేయాలని కోరగా అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం యాదాద్రికి చెందిన కడగంచి యాదయ్య కుటుంబ సభ్యులు గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో సతీష్ మాలిక్‌ను కలిసి విరాళాన్ని అందజేశారు. వారికి స్వామి,అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు నాగభూషణం నాయక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర చెరువులో 25 వేల చేప పిల్లలు విడుదల



చేప పిల్లలను వదులుతున్న అధికారులు, నేతలు

నాగలాపురం: నాగలాపురం ఎర్ర చెరువులో పిచ్చాటూరు మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో 25 వేల చేప పిల్లలను వదిలారు. మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం రాయితీతో మంజూరు చేసిన చేప పిల్లలను తిరుపతి జిల్లా మత్స్యశాఖ ఏడీ రాజేష్ నీటిలో వదిలారు. ఆయన మాట్లాడుతూ నాగలాపురంలోని మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం కోసం చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. సర్పంచ్ చిన్నదొరై సుధా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, ఎంపీపీ శ్యామ్ పాల్గొన్నారు.

బీసీ సెల్ ప్రధాన కార్యదర్శికి సన్మానం



రామయ్య ఆచారిని సన్మానిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి, గున్నేరి కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: వైఎస్సార్ సీపీ శ్రీకాళహస్తి నియోజక వర్గ బీసీ సెల్ నూతన ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రామయ్య ఆచారికి శుక్రవారం ఘన సన్మానం జరిగింది. ఏర్పేడు మండలం ఎండీపుత్తూరు గ్రామానికి చెందిన రామయ్య ఆచారికి గురువారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆయనను శాలువలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కష్టించి పనిచేస్తామని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు అర్జునబాబు,గంగాధరం, దొరకృష్ణ, సురేఖ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ. 3,55 లక్షలు

నాగలాపురం: మండలకేంద్రంలో టీడీడీ అనుబంధ శ్రీవేదవల్లి సమేత వేదనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ కానుకలను లెక్కించారు. మూడు నెలలకు సంబంధించి కానుకల ద్వారా రూ.3,55,345 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఏఈ పార్థసారథి తెలిపారు. ఆలయ సూపరిండెంట్ రమేష్, అధికారి శ్రీనివాసులు, షరాబ్ ఉదయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో బహుళ ప్రయోజనాలు

రేణిగుంట: ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా నేల సారవంతంగా మారి ఆరోగ్యకరమైన పంటల దిగుబడి వస్తుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలి కేవీకేలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై పట్టు రైతులకు శిక్షణ ఇచ్చారు. చీడ, పీడల నివారణకు వివిధ కషాయాలను వినియోగించడం ద్వారా నాణ్యమైన పట్టుగూళ్లను ఉత్పత్తి చేయవచ్చన్నారు. అనంతరం కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ సహాయంతో మల్బరీ తోటల్లో మందుల పిచికారీని ప్రయోగాత్మకంగా చూపారు. కార్యక్రమంలో కేవీకే పట్టు విభాగం శాస్త్రవేత్త పద్మజ, శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం

సత్యవేడు: ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలని ఏఓ మురళి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు కె.శ్యాప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం వ్యవసాయ కార్యాయలంలో మండల రైతుల సమావేశం జరిగింది. ఏఓ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతంగా మారుతుందన్నారు. అంతర పంటల విధానం అవలంబించడం ద్వారా పంటలకు తెగుళ్ల ఉధృతి తగ్గుతుందన్నారు. అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పెరుగుతుందన్నారు. పశు వైద్యాధికారి దయాకర్ పాల్గొన్నారు.

మార్గదర్శకుడు స్వామి వివేకానంద



శ్రీకాళహస్తి: నివాళులర్పిస్తున్న సమరసతా వేదిక నాయకులు



వరదయ్యపాళెంలో..

శ్రీకాళహస్తి: హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని సామాజిక సమరసతా వేదిక నాయకులు అన్నారు. పట్టణంలోని ఎస్‌పీవీ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో వివేకానందుని జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'లేవండి.. మేల్కొనండి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అంటూ సరికొత్త ఆలోచనలను ప్రేరేపించి వారి ఆకాంక్షలు, ఆశయాలు నెరవేర్చుకునేలా స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలతో యువజనుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ఇలాంటి మహనీయుల జీవితాలు ఆదర్శప్రాయమన్నారు. వేదిక పట్టణ అధ్యక్షుడు పసల వీరాస్వామి, ఉపాధ్యక్షుడు పిళ్లారి బత్తినయ్య, అంజూరు బాలసుబ్రహ్మణ్యం, సరేష్, మంగిరెడ్డి, హిమవతి, ఈశ్వరయ్య, గరికపాటి రమేష్, చిలకా రంగయ్య, మహేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మద్దు వాసుదేవ్, పగడాల ప్రతాప్, మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కూడా జాతీయ యువజన దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్, పీడీ నరసింహారావు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. పలు సంఘాల ఆధ్వర్యంలో కూడా జాతీయ యువజన దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

జాగృతం చేసిన మహనీయుడు

బుచ్చినాయుడుకండ్రిగ: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పి జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని ప్రధానోపాధ్యాయుడు రమణయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1992–93వ సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు సురేష్‌బాబు, సుబ్రమణ్యం, షణ్ముగం, శ్రీనివాసులు, సురేంద్ర, శేఖర్, ఉషారాణి, యువశ్రీ మురళి, మునికుమార్, నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో గురువారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువతరానికి చైతన్యమూర్తి స్వామి వివేకనంద అని రమణయ్య తెలిపారు.

రేణిగుంటలో..

రేణిగుంట: రేణిగుంటలో ఆషా సంస్థ కార్యాలయంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆషా అధ్యక్షుడు జూలియస్‌రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు హసన్ సాహెబ్, సంస్థ ముఖ్య సలహాదారు అమ్ములురాజు, రవి పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండల కేంద్రంలో చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వాసు, రాష్ట్ర కార్యదర్శి గుత్తి త్యాగరాజు, కార్యదర్శి వెంకటరమణయ్య, జిల్లా అధ్యక్షుడు మునస్వామి, సభ్యులు కృష్ణమూర్తి, కన్వీనర్ శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లి, నచ్చనేరి, రాజులపాలెం ఎస్టీ కాలనీల్లో శుక్రవారం ప్రజా సాధికారిక సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మొత్తం 153 కుటుంబాలకు సరుకులు అందజేశారు. సర్పంచ్ మునిరామయ్య, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు పత్రా సిద్దయ్య, సమితి కార్యదర్శి దేవేంద్ర, ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 33 వినతులు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా అధికారులు

పిచ్చాటూరు: పిచ్చాటూరులో శుక్రవారం జరిగిన 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమానికి 33 అర్జీలు వచ్చినట్లు జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆదిశేషారెడ్డి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు కె.విష్ణుప్రియ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని, రామగిరి బస్టాండు నుంచి శ్రీవాలీశ్వర స్వామి ఆలయం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును పునర్నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్‌బీ పేటలో మిగులు భూములను పేదలకు పంచాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూదన్ రావు, వ్యవసాయ శాఖ డీఏఓ ప్రసాద రావు, ఏడీ సుబ్రమణ్యం, ఏఓ సంజీవయ్య, ఎంఈఓలు హేమమాలినీ, యుగంధర్ రాజు, ఏపీఎం వనిత, ఉపాధి ఏపీఓ నాగభూషణమ్మ, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్‌నాయుడు, సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ శోభన్‌బాబు, వేలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

ఏర్పేడు: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపాలెం పంచాయతీ మరాఠీపురంలో షికారీలకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వీధులు, ఇళ్లు, కుళాయిల వద్ద మురుగునీరు చేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముళ్లపొదలు, చెత్తచెదారాలను తొలగించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. షికారీల సంఘం అధ్యక్షుడు పరశునాథ్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఆడుదాం–ఆంధ్ర



రేణిగుంట: క్రీడాకారులకు అభినందన



వరదయ్యపాళెం: ఖోఖో విజేత జట్టు క్రీడాకారులతో అధికారులు, ప్రజాప్రతినిధులు

వరదయ్యపాళెం: మండలస్థాయి ఆడుదాం–ఆంధ్ర క్రీడా పోటీలు ఉల్లాసంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఖోఖో, క్రికెట్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఖోఖోలో వరదయ్యపాళెం–2 సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. అలాగే బత్తలవల్లం క్రీడా మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో మత్తేరిమిట్ట, వరదయ్యపాళెం–1 సచివాయాల జట్లు ఫైనల్స్‌కు చేరాయి. శనివారం ఫైనల్స్ జరుగుతుందని ఆడుదాం ఆంధ్ర మండల కో–ఆర్డినేటర్ బందిల కుమార్ తెలిపారు.

నాగలాపురంలో..

నాగలాపురం: రాష్ట్రంలో క్రీడారంగాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు టి.అపరంజిరాజు తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ఎంపీడీఓ పీఎంకే బాబు అధ్యక్షతన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌లో నాగలాపురం–3 (నాగలాపురం ఈస్ట్), బాడ్మింటన్‌లో బీరకుప్పం జట్టు గెలుపొందినట్లు పంచాయతీ కార్యదర్శి హరి తెలిపారు. సర్పంచ్ సుధా చిన్నదొరై, ఎంపీపీ సింధూ శ్యామ్, ఎంఈఓ జనార్దన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు సత్కారం

రేణిగుంట: ఆడుదాం–ఆంధ్ర క్రీడా మండల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ అభినందించి సత్కరించారు. శుక్రవారం మండలంలోని గాజులమండ్యం క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్‌లో తమ గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలవడంతో ఆయన క్రీడాకారులను అభినందించారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచి పేరు తీసుకురావాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు జువ్వల ధనంజయరెడ్డి, వెంకటరమణారెడ్డి కూడా వీరిని అభినందించారు. క్రీడాకారులు మాట్లాడుతూ 20ఏళ్లుగా గ్రామంలో వాలీబాల్ ఆడేందుకు సరైన గ్రౌండ్ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడ్డామని, సర్పంచ్ గంగారి రమేష్ సమస్యను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆటస్థలాన్ని కేటాయించి, ఎమ్మెల్యే సొంత నిధులతో మైదానాన్ని అభివృద్ధి చేయించారని తెలిపారు. ఈ మైదానంలో తాము బాగా ప్రాక్టీస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒకరి రక్తదానం ముగ్గురికి పునర్జన్మ



రక్తదానంచేస్తున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఒకరి రక్తదానంతో ముగ్గరికి ప్రాణదానం చేయవచ్చని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, యువతరం సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ పార్కు వద్ద నిరాశ్రయుల వసతి గృహంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన కూడా రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే ..రక్తదానం పునర్జన్మనిస్తుందని తెలిపారు. సుమారు వందం మంది రక్తదానం చేశారు. మెప్మా సీఎంఎం ప్రసాద్, ఎన్టీఆర్ రక్తదాన ట్రస్టు వైద్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.